www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 141 | ఆదివారం | 06 - 04 - 2025 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4


మంత్రులు, ఎమ్మెల్యేల

## వ్యాఖ్యలు అర్థ రహితం.



3

## కాథలిక్ సంస్థలే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : వక్ఫ్ బిల్లుపై వివాదం ఓవైపు కొనసాగుతుండగానే కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్పీస్ "ఆర్గనైజర్"లోని కథనాన్ని ఉటంకిస్తూ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. క్యాథలిక్ సంస్థలు 7 కోట్ల హెక్టార్ల భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ వెబ్సైట్లోని ఆర్టికల్ పేర్కొన్నట్టు రాహుల్ 2

## మావోయిస్టులకు అమిత్‌షా పిలుపు

తొలిఅడుగు, దంతేవాడ: అభివృద్ధిని బుల్లెట్లు, బాంబులతో ఆపలేరని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా అన్నారు. మార్చి 2026 కల్లా నక్సల్ సమస్య అంతం కావాలని కేంద్రం దృఢ సంకల్పంతో ఉందని తెలిపారు. మావోయిస్టులు ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలవాలని పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి పూర్తి రక్షణ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఛత్తీస్గఢ్‌లోని దంతేవాడలో రాష్ట్ర ప్రభుత్వం



నిర్వహిస్తున్న బస్తర్ పణ్డూమ్ 2

## ఆ వీడియోలపై విచారణకు

# కోర్టును ఆశ్రయిద్దాం

- కంచ గచ్చిబౌలి భూముల కోర్టు కేసులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష
- విచారణకు ఆదేశించేలా కోర్టును కోరాలని సీఎం ఆదేశం



తొలిఅడుగు, హైదరాబాద్ : కోర్టుల్లో కంచ గచ్చిబౌలి భూముల వివాదంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంత్రులు, అధికారులతో సమీక్ష నిర్వహించారు. వివాదం ఎందుకు ఏర్పడింది. కోర్టులు ఏం చెప్పాయనే విషయాలపై సీఎం ఆరా తీశారు. కంచె గచ్చిబౌలిలోని సర్వే నంబరు 25లో గత పాతికేళ్లుగా అనేక ప్రాజెక్టులు నిర్మించారని, గతంలో ఎన్నడూ వివాదాలు, ఆందోళనలు లేవని అధికారులు సీఎంకు వివరించారు. అపార్టుమెంట్లు, ప్రైవేట్ భవనాలతో పాటు ఐఎస్‌బీ, ట్రిపుల్ ఐటీ, గచ్చిబౌలి స్టేడియం నిర్మించారని, అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ



విధ్వంసం వంటి వివాదాలు రాలేదని చెప్పారు. అదే సర్వేనంబరులోని 400 ఎకరాలపైనే ఇప్పుడు ఎందుకింత వివాదం తలెత్తుతోందనే కోణంలో సమావేశంలో చర్చ జరిగింది. హెచ్‌సీయూ భూములు లాక్కున్నట్లు సోషల్ మీడియాలో కృత్రిమంగా సృష్టించడం వల్లే గందరగోళం తలెత్తిందని సమావేశంలో ఆందోళన వ్యక్తమైంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్డోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సీఎంకు తెలిపారు. ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి 2

## 2047కు ప్రతి ఇంట్లో వ్యాపారవేత్తలు ఉండాలి



తొలిఅడుగు, అమరావతి : ఈ రోజు ఐదు వెబ్‌సైట్‌లను ప్రారంభించడం సంతోషంగా ఉందని మంత్రి నారాయణ తెలిపారు. 2029 నాటికి సాధ్యమైనంత మేరకు పారిశ్రామిక వేత్తలను చేస్తామని ఉద్ఘాటించారు. ఇవాళ (శనివారం) మంత్రి నారాయణను మెప్మా అధికారులు ఏపీ సచివాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి 2

## ఆ మూడు పార్టీలు ఒక్కటే

- తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోంది



తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణలో బీజేపీ ఒక్కటే ప్రజా సమస్యలపై పోరాటం చేస్తోందని, మిగతా పార్టీలన్నీ కాంగ్రెస్‌తో చేతులు కలిపాయని బీజేపీ ఎంపీ డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. పార్లమెంట్ వేదికగా ఆయా పార్టీల బంధం బయట పడిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ బయట తిట్టుకుంటూ ఎంఐఎంతో అంతర్గతంగా కుమ్మక్కై రాజకీయాలు చేస్తున్నాయని ఆరోపించారు లక్ష్మణ్.

## పదవీ బాధ్యతల నుంచి తప్పుకోనున్న సీఎస్ శాంతకుమారి?




తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణకు కొత్త ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ వస్తున్నారు. ప్రస్తుతం ఆ బాధ్యతలు నిర్వహిస్తున్న సీఎస్ శాంతకుమారి రిటైర్మెంట్ కాబోతున్నారు. దీంతో శాంత కుమారి స్థానంలో కొత్త సీఎస్‌గా రామకృష్ణారావును నియమించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం. ఇక, కొత్తగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించబోతున్న కే.రామకృష్ణారావు 1990 బ్యాచ్ ఐఏఎస్‌కు చెందిన వారు. తెలంగాణ ఏర్పడిన నాటి నుంచి ఆర్థిక శాఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. రామకృష్ణారావు కూడా 2



## భద్రాద్రికి సీఎం రేవంత్, ఏపీ డిప్యూటీ సీఎం రాక!

తొలిఅడుగు, హైదరాబాద్ : సీతారాముల కల్యాణం చూతము రారండి అంటూ లక్షలాది భక్తులు దక్షిణ అయోధ్య భద్రాచలం బాట పట్టారు. ఆదివారం శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాములోరి కల్యాణం 2

## నాగార్జునసాగర్‌కు రూ.25 కోట్లు మంజూరు



తొలిఅడుగు, నాగార్జునసాగర్ గత ఐదు సంవత్సరాలలో పర్యాటకంగా వెనకబడింది. వైఎస్సార్సీపీ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో పర్యాటక ఆదాయం పూర్తిగా తెలంగాణ ప్రాంతానికే వెళ్లిపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చాక నాగార్జునసాగర్ ప్రాంతానికి పర్యాటక కళ తీసుకొచ్చింది. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.25 కోట్లు మంజూరయ్యేలా చొరవ చూపింది. పైగా ఈ నిధులను సంవత్సరం లోగా వినియోగించి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా విధించింది. దీంతో పనులు అనుకున్న సమయానికి 2

## ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం




తొలిఅడుగు, హైదరా బాద్ : హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్ని కల్లో గెలుపు తమదే అని రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని కానీ అభి వృద్ధిని కాంక్షించే వారు బీజేపీకే ఓ టు వేయబోతున్నారని చెప్పారు. ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం 2

## దంచికొట్టుడే.. ఉరుములు

# మెరుపులతో వర్షాలు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ వ్యాప్తంగా ఆరు రోజులపాటు ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ తెలిపింది. శని, ఆదివారాల్లో వాతావరణం పొడిగా ఉంటుందని, ఏప్రిల్ 7 2



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

జనరల్ న్యూస్

ఆదివారం
06 - 04 - 2025



# కాథలిక్ సంస్థలే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. 'వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యత" అని రాహుల్ గాంధీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు. ఆర్గనైజర్ ఆర్టికల్ ఆధారంగా వచ్చిన ఒక వార్తా కథనాన్ని తన ట్వీట్‌కు రాహుల్ జతచేశారు. వక్ఫ్ సవరణ బిల్లుపై పార్లమెంటులో చర్చ సందర్భంగా పలువులు బీజేపీ నేతలు ఈ బిల్లుకు క్రైస్తవ సంఘాలు, కేరళ కేథలిక్ బిషప్ కౌన్సిల్ మద్దతు తెలిపినట్టు చెప్పారు. దేశంలో వక్ఫ్‌కు 39 లక్షల ఎకరాలు ఉన్నట్టు ఒక అంచనాగా ఉందని కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా తెలిపారు. ముస్లింలకు సొంతమైన భూములను ఊడలాక్కునేందుకే ఈ బిల్లును అధికార పక్షం ప్రవేశపెట్టినట్టు విపక్షాలు చర్చ సందర్భంగా ఆరోపించాయి. అయితే, ఈ వాదనను అధికార పక్షం తోసిపుచ్చింది. వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు మాత్రమే సవరణ బిల్లు తెచ్చామని తెలిపింది.

# మావోయిస్టులకు అమిత్‌షా పిలుపు

జనజీవన స్రవంతిలో కలవాలని మావోయిస్టు సోదరులను కోరుతున్నాను. మావోయిస్టులు చనిపోతే సంతోషించే వారెవరూ లేరు. వారు కూడా మాలో భాగమే. కానీ బుల్లెట్లు, బాంబులతో అభివృద్ధిని ఆపలేరు" అని అమిత్‌షా అన్నారు. లొంగిపోయిన వారికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి రక్షణ ఉంటుందన్నారు. ఐదు దశాబ్దాలుగా బస్తర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాబోయే ఐదేళ్లలో బస్తర్‌ను అభివృద్ధి చేయాలనే కృతనిశ్చయంతో ఉన్నారని చెప్పారు. స్థానికులు విద్య, వైద్య సదుపాయాలతో పాటు ఆధార్, రేషన్ కార్డులు, ఆరోగ్య బీమా పొందినప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నక్సల్ సమస్య తొలగితేనే బస్తర్ అభివృద్ధి చెందుతుందని, మావోయిస్టు రహిత గ్రామాల్లో రూ. కోటి విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు చేపడతామని అన్నారు. గత ఏడాది 881 మంది నక్సలైట్లు లొంగిపోగా, ఈ ఏడాది ఇంతవరకూ 521 మంది నక్సల్స్ లొంగిపోయినట్టు అమిత్‌షా చెప్పారు.

# పదవీ బాధ్యతల నుంచి తప్పుకోనున్న సీఎస్ శాంతకుమారి?



మొదటిపేజీ తరువాయి

వచ్చే ఆగస్టులో రిటైర్ అవనున్నారు. ఇక, 1989 ఐఏఎస్ బ్యాచ్?కు చెందిన శాంతి కుమారి 2023 జనవరి 11వ తేదీ నుంచి తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. అప్పటి వరకు సీఎస్‌గా ఉన్న సోమేశ్? కుమార్ ఏపీకి అలాట్ కావడంతో ఆమె సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఎంఐఎం కోటలు బద్దలు కొడతాం






మొదటిపేజీ తరువాయి

అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యా బలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు.

# 2047కు ప్రతి ఇంట్లో వ్యాపారవేత్తలు ఉండాలి

మొదటిపేజీ తరువాయి

నారాయణ మీడియాతో మాట్లాడారు. డేటా పర్‌ఫెక్ట్‌గా ఉండాలని.. ఇన్ని సంవత్సరాలు అయినా డ్వాక్రా సంఘాలు, మెప్మా డేటాను పర్‌ఫెక్ట్‌గా ఉంచుకున్నారని మంత్రి నారాయణ తెలిపారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సౌకర్యాలు చేయాలన్నా డేటా పర్ఫెక్ట్‌గా ఉండాలని మంత్రి నారాయణ సూచించారు. ఈ విషయంలో తాను నిజంగా సంతోష పడుతున్నానని చెప్పారు. 2047కు ప్రతి ఒక్కరి ఇంట్లో వ్యాపారవేత్తలు ఉండాలని సీఎం చంద్రబాబు చెబుతున్నారని అన్నారు. గతంలో ఇసుక కాంట్రాక్టులు డ్వాక్రా గ్రూపులకు ఇచ్చారని.. కొన్ని అనివార్య కారణాలవల్ల అది అమలు జరుగలేదని తెలిపారు. 80 వేల సంఘాలకు రూ. 8 కోట్లు ఇవ్వాలని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. 26 జిల్లాలకు మీటింగ్‌లు పెట్టాలని అనుకుంటున్నామని మంత్రి నారాయణ పేర్కొన్నారు.

# ఆ వీడియోలపై విచారణకు కోర్టును ఆశ్రయిద్దాం

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసినట్లయిందని వివరించారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ ఫ్ల్యూయెన్సర్ ధ్రువ్ రాఠీ, సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా ఠండన్ లంటి వారు కూడా ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి తప్పుడు సందేశం చేరవేశారని సమావేశంలో చర్చ జరిగింది. ఫేక్ వీడియో మొదట పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ ఝా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలగించి క్షమాపణలు చెప్పారని, అయితే ప్రముఖులు ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు అభిప్రాయపడ్డారు. ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణ : గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందని సమావేశంలో ప్రభుత్వ పెద్దలు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదే తీరుగా పాకిస్తాన్, చైనా సరిహద్దుల వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే ప్రమాదముంటుందని సమావేశంలో చర్చ జరిగింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు, ఫొటోలు కరోనా వైరస్ ను మించిన మహమ్మారిలాంటివని ఆందోళన వ్యక్తమైంది.



సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టును కోరాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

# భద్రాద్రికి సీఎం రేవంత్, ఏపీ డిప్యూటీ సీఎం రాక!

అంగరంగ వైభవంగా జరగనుంది. మిథిలా స్టేడియంలోని మిథిలా కల్యాణ మండపంలో, అభిజిత్ లగ్నంలో సీతారాముల కల్యాణ ఉత్సవం జరగనుంది. దీనికోసం మిథిలా స్టేడియం సర్వాంగ సుందరంగా ముస్తాబు అయ్యింది. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలి వస్తున్నారు. మిథిలా స్టేడియం ప్రాంగణాన్ని 24 సెక్టార్లుగా విభజించారు. అన్ని సెక్టార్లలో స్క్రీన్లు కూడా ఏర్పాటు చేశారు. శ్రీరాముని కల్యాణోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు అధికారులు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలువ పందిళ్లు ఏర్పాటుచేశారు. వేసవి కావడంతో భక్తులకు మంచినీరు, మజ్జిగ అందించనున్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలివస్తూ గోటి తలంబ్రాలను సమర్పిస్తున్నారు. ఈ క్రమంలోనే.. జంగారెడ్డిగూడెం నుంచి సుమారు ఏడు వేల మంది భక్తులు గోటి తలంబ్రాలు భద్రాద్రి ఆలయానికి సమర్పించారు. దాంతో.. భద్రాచలం రాములోరి ఆలయ పరిసరాలు ఒకరోజు ముందే రామ నామస్మరణతో మారుమోగిపోయాయి. ఈ వేడుకలకు సీఎం, మంత్రులు, ఇతర ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలి రానున్నారు. తెలంగాణ ప్రభుత్వం తరపున సీఎం రేవంత్‌రెడ్డి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించనున్న నేపథ్యంలో భద్రాచలంలో 2 వేల మంది పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండో శ్రీరామనవమి కాగా.. గతేడాది లోక్‌సభ ఎన్నికల కోడ్ కారణంగా రాములవారి కల్యాణానికి రేవంత్ హాజరు కాలేకపోయారు. అలాగే ఈ రాములోరి కల్యాణ వేడుకకు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కూడా హాజరు కానున్నారు.

# నాగార్జునసాగర్‌కు రూ.25 కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి


అనుకున్న సమయానికి పూర్తయి పర్యాటకులకు నాగార్జునసాగర్ కనువిందు చేయనుంది. చేయ బోయే పనులు ఇవే: బౌద్ధ ఉద్యానాలు, బౌద్ధ చిహ్నాల కట్టడాలు, రెస్టారెంట్లు, బయోటాయ్‌లెట్స్, సీసీ కెమెరాలు, ఆన్‌లైన్ టికెటింగ్ సిస్టం, 3డీ హెూలోగ్రామ్ సిస్టమ్, హరిత ఉద్యానాలు, పర్యాటక వర్క్‌షాప్‌లు, ట్రైనింగ్ ఇవ్వనున్నారు. తద్వారా నాగార్జునసాగర్‌లో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక చిహ్నాలను సుసంపన్నం చేస్తూ పర్యాట కంగా ఆదాయం పెంచడాన్ని ప్రభుత్వ లక్ష్యంగా పెట్టుకుంది. మాచర్ల పరిసర ప్రాంతాల్లోనే పలు దర్శనీయ ప్రదేశాలు ఉన్నాయి. ఎత్తిపోతల జలపాతం, అనుపు రేవు, నాగార్జునసాగర్ డ్యామ్, నాగార్జునకొండ, మినీ ఎయిర్‌పోర్టు. ఈ ఐదింటిని ఒకరోజులోనే చూసి రావచ్చు. ఉదయం 9 గంటలకు బోటుపై నాగార్జునకొండకు వెళ్లి మధ్యాహ్నం 12 గంటలకు తిరిగి వచ్చిన తరువాత, అక్కడ నుంచి అనుపు రేవు, ఎత్తిపోతల, మినీ ఎయిర్‌పోర్టు చూడవచ్చు. అనుపు రేవు వద్ద పలు మూవీల షూటింగ్ చేశారు. ఇవన్నీ మాచర్ల పట్టణానికి 20 కిలోమీటర్ల లోపే ఉన్నాయి. అనుపు రేవు వద్ద బౌద్ధ మ్యూజియంతో పాటు అప్పటి ఆనవాళ్లు ఉన్నాయి. ఎత్తిపోతల జలపాతానికి వర్షాకాలంలో పర్యాటకులు వేలసంఖ్యలో వస్తూ ఉంటారు. అయితే అనుపురేవు, ఎత్తిపోతల జలపాతం వద్ద పర్యాటకులు ఒకటిరెం డురోజులు ఉండేందుకు సదుపాయాలు లేవు. వారాంతం, సెలవు రోజుల్లో పర్యాటకులు వస్తున్నా, ఉండేం దుకు సరైన హెూటళ్లు లేవు.

మాచర్లకు మహర్దశ: స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద నాగార్జునసాగర్ అభివృద్ధి చెందితే సమీపంలోని మాచర్ల రూపురేఖలు సైతం మారిపోతాయి. ఇప్పటికే మాచర్ల పట్టణంలో బైపాస్ పూర్తి కావస్తోంది. దీనికితోడు సాగర్ అభివృద్ధి చెందితే, మాచర్లలో పర్యాటకుల కోసం కొత్త హెూటళ్లు వస్తాయి. దీని ద్వారా స్థానికులకు ఉపాధి లభిస్తుంది. మాచర్ల వాసులంతా ఎక్కువగా హైదరాబాద్, ఇతర ప్రాంతాలకు వెళ్లి పనులు చేస్తుంటారు. పర్యాటకంగా ప్రాంతం అభివృద్ధి చెందితే సొంతూరులోనే ఉంటూ స్థానికంగా ఉపాధి పొందవచ్చు. పర్యాటక కార్పొరేషన్ వారు త్వరగా పనులు పట్టాలెక్కించి, గడువులోగా పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తెస్తే అటు ప్రభుత్వానికి ఆదాయంతో పాటు ఇటు

# దంచికొట్టుడే.. ఉరుములు, మెరుపులతో వర్షాలు

మొదటిపేజీ తరువాయి

నుంచి 12 వరకూ రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములు, మెరుపులతో కూడిన వానలు పడే అవకాశం ఉందని హెచ్చరించింది. ఈనెల 7, 8 తేదీల్లో ఉరుములు, మెరుపులతో కూడిన తుపాన్ వచ్చే అవకాశం ఉందని, అలాగే గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. అలాగే 8, 9 తేదీల్లోనూ ఉరుములు, మెరుపులతో కూడిన తుపాన్ వచ్చే ప్రమాదం ఉందని, ఆయా తేదీల్లో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ప్రమాదం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్ జిల్లాల ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాలని హెచ్చిరించింది. అలాగే ఈనెల 10 నుంచి 12వ తేదీ వరకూ రాష్ట్రవ్యాప్తంగా తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు



కురిసే అవకాశం ఉందని తెలిపింది. కావున, ఆయా జిల్లాల ప్రజలు, పశువుల కాపరులు, రైతులు, వ్యవసాయ కూలీలు ఏప్రిల్ 7 నుంచి 12 వరకూ జాగ్రత్తగా ఉండాలి.

## నేటి యువత జగ్జీవన్ రామ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది :- ఏప్రిల్ 05 : మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతి సందర్భంగా శనివారం రోజున ధర్మపురి పట్టణంలోని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా.బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని, షెడ్యూల్డ్ కులాల వంటి అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన ప్రముఖ భారతీయ కార్యకర్త మరియు రాజకీయ నాయకుడు జగ్జీవన్ రామ్ గారని, అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా కృషి చేసి దళిత ఐకాన్ హోదాకు ఎదిగారని, 1946లో జవహర్ లాల్ నెహ్రూ గారు ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి అయ్యారనీ, కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారనీ ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ "జర్ర ఎండాకాలం వచ్చింది జాగ్రత్తలు పాటించండి



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిది:- ఏప్రిల్ 05 : ఎండలు తీవ్రంగా ఉన్నపుడు మనిషి శరీరంలో మెదడులో ఉన్న ఉష్ణోగ్రతను నియంత్రించే కేంద్రం దెబ్బతినడం వల్ల వడదెబ్బ వస్తుంది. వడదెబ్బ తగిలిన వారిలో 40 శాతం మరణాలు సంభవిస్తాయి.

ఇది చాలా ప్రమాదకరమైనది, ప్రాణాంతకరమైనది. చేయవలసిన ప్రథమ చికిత్స : వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి తీసుకువెళ్ళాలి. ఆ వ్యక్తి శరీరం పై ఉండే దుస్తులను తొలగించి చల్లని నీటితో కడగటం గానీ, చల్లని నీటిలో ముంచిన గుడ్డతో తుడవటం చేయాలి. శరీరం అంతా చల్లని గాలి తగిలేలా చూడాలి. వారికి చల్లని నీరు లేదా మజ్జిగ లేదా కొబ్బరినీరు లేదా నిమ్మరసం లేదా %ూ=ూ% ద్రావణం (చిటికెడు ఉప్పు, చారెడు పంచదార కలిపిన ద్రావణం) త్రాగించాలి. సమయం వృధా చేయకుండా వెంటనే వైద్యుని సంప్రదించాలి. వడదెబ్బ నుండి మిమ్మల్ని మీరు కాపాడుకోడానికి క్రింది సూచనలు పాటించి మీ ఆరోగ్యాన్ని కాపాడుకొండి.

"వేసవిలో పాటించాల్సిన సూచనలు" : సాధ్యమైనంతవరకు మద్యాహ్నం ఎండలో తిరుగకూడదు.

లినీటిని ఎక్కువగా తీసుకోవాలి, నీరు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి.

1) ఆహార పదార్థాలలో నూనె కొంచెం తగ్గించి వాడాలి.

2) ఆకుకూరలు, తాజా పండ్లు ఎక్కువగా తీసుకోవాలి.

3) ఉదయం పూట నూనె వంటలు కాకుండా, ఆవిరి కుడుములు ఇడ్లీలు ఆరోగ్యకరమైనవి.

4) కర్బుజాలు ఎక్కువగా తీసుకోవాలి.

5) పెరుగు, మజ్జిగ అన్నంతో తింటే విటమిన్ %ూ �డ ఙ% లు ఎక్కువగా శరీరానికి అందుతాయి.

6) కూల్ డ్రింక్స్ కన్నా.. కొబ్బరి నీళ్ళు, మజ్జిగ, నిమ్మరసం, చెరుకు రసం చాలా మంచివి.

7) కాఫీ , టీ లకు వీలైనంత దూరంగా ఉండాలి.

8) కిటికీలకు, గుమ్మాలకు వట్టి వేళ్ళు తెరలని తడిపి కట్టుకుంటే, వేడిని ఇంట్లోకి రానీకుండా, చల్లదనాన్ని ఇస్తుంది.

9) సాధారణంగా పిల్లలు వేసవి సెలవులలో, ఎండలోకి వెళ్ళి, ఆటలు ఆడుతారు.

అలా ఎండలోకి వెళ్ళనీయకుండా, ఇండోర్ గేమ్స్ ఆడించాలి.

10) పలుచని మజ్జిగలో, కాసింత నిమ్మ రసం, ఉప్పు వేసుకుని పలుచగా కలిపి పిల్ల, పెద్ద అందరూ తాగితే ఆరోగ్యానికి మంచిది.

11) వేసవిలో బయట జ్యూస్ లు ఎక్కువగా తీసుకోకుండా, ఇంట్లో అన్ని రకాల పండ్లతో మరియు కూరగాయలతో జ్యూస్ లు చేసుకుని తాగాలి.

12. పిల్లలకు మజ్జిగ, కొబ్బరి నీళ్లు, గ్లూకోజ్ నీళ్లు, నిమ్మరసం, ఎండు ఖర్జూరం నానబెట్టిన నీళ్లు, సగ్గుబియ్యం కాచిన నీరు, గ్లాసుడు నీళ్లలో చిటికెడు ఉప్పు, ఓ స్పూన్ పంచదార కలిపి ఒ.ఆర్.ఎస్ ద్రావణంలా కలిపి ఇస్తే మంచిది.

13. తాటిముంజెలు వేసవిలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. లేత కొబ్బరిలా ఉండే తాటి ముంజెలు వేసవి కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కొబ్బరిబోండాలు కాస్త రేటు ఎక్కువ అనిపించినా తర్వాత హాస్పటల్, మందుల ఖర్చుతో పోల్చుకుంటే వీటికి పెట్టే ఖర్చు తక్కువే.

కొబ్బరి నీళ్లలో అనేక పోషకాలు ఉన్నాయి. అధిక ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. మూత్ర విసర్జన సాఫీగా అయి కిడ్నీలకు సంబంధించిన వ్యాధులు దరి చేరవు. కొబ్బరి నీళ్లలో గ్లూకోజ్ కలుపుకుని తాగితే వేసవి బడలిక, నీరసం చాలా త్వరగా తగ్గిపోతుంది.

14. నీరు ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలి. అలాగే నీటిని ఎక్కువగా తాగాలి.

15. వేసవిలో బయటకి వెళ్ళేటపుడు కళ్ళకు సన్ గ్లాస్ మరియు తలపై టోపీ వంటివి ధరించండి.

16. వయస్సు 50 దాటిన వారు తమ ప్రయాణాలలో తప్పక %ూ=ూ% పాకెట్స్ వెంట తీసుకెళ్ళాలి.

17. ఒకవేళ మీరు వివిధ రకాల ఆరోగ్య సమస్యలను కలిగి ఉంటె మాత్రం, ఎక్కువగా సూర్యరశ్మికి బహిర్గతం అవకండి.

గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు మరియు మూత్రపిండ సమస్యలు కలిగి ఉన్న వారు సూర్యరశ్మికి బహిర్గతం అవటం వలన త్వరగా డీ-హైడ్రేషన్'కు గురి అయి వ్యాధి తీవ్రతలు అధికం అవుతాయి.

18. వేసవికాలంలో శరీరానికి అతుక్కొని, బిగుతుగా ఉండే దుస్తువులను ధరించకండి. వదులుగా, కాటన్'తో తయారుచేసిన బట్టలను ధరించండి. దీని వలన మీ శరీరానికి గాలి తగిలి డీ-హైడ్రేషన్ జరిగే అవకాశం తక్కువగా జరుగుతుంది.

19. ఆల్కహాల్, సిగరెట్ మరియు కార్బోనేటేడ్ వంటి ద్రావణాలకు దూరంగా ఉండండి.

వీటి వలన శరీర ఉష్ణోగ్రతలు పెరుగుతాయి.

20. వేసవికాలంలో బయటకి వెళ్ళేటపుడు మీతో వాటర్ బాటిల్'ను తీసుకెళ్ళండి. కూలింగ్ వాటర్ దొరుకుతుంది కదా అని ఫంక్షన్స్ లో ఎక్కువ తీసుకోకండి. దాహం తీరటం మాట అటుంచి గొంతు ఇన్ఫెక్షన్స్ వస్తాయి.

21. ఎక్కువ %ూజ% లలో కాక ఇంటి ఉష్ణోగ్రతకే అలవాటు పడాలి. ఎటయినా వెళ్ళినప్పుడు వేడిని తట్టుకునే శక్తి కలుగుతుంది.

22. పిల్లలను సాయం సమయంలో పార్కులకో మైదానాలకో తీసుకువెళ్ళాలి. రోజంతా ఇంటిలో ఉన్న వారికీ ఇదో ఆటవిడుపు.

23. పెళ్లిళ్ళు, వివిధ రకాల ఫంక్షన్ లలో భోజనాలు చేయవలసి ఉంటుంది. భోజన సమయంలో మిగిలవాటి కన్నా మజ్జిగ లేదా పెరుగును ఎక్కువ వాడాలి. చంటి పిల్లలకు అన్నంలో నేయి వేసి పెడతాం. కానీ ఈ కాలంలో నెయ్యి తగ్గిస్తే మంచిది. దాహమయిన చెప్పలేరు. చిరాకు పడుతుంటారు.. పెద్దవారికి చలవ పానీయాలు ఎక్కువ ఇవ్వాలి. చెరుకురసం ఐసు ముక్కలు వేయకుండా తాగండి.

అరటిపండు ముక్కలుగా కోసి పాలతో కలిపి మిక్సిలో వేసి బనానా షేక్ చేయండి. పంచదార

బదులుగా తేనే కలిపితే మరీ బావుంటుంది.

# మంత్రులు, ఎమ్మెల్యేల వ్యాఖ్యలు అర్ద రహితం.

- సన్న బియ్యం ముమ్మాటికి కేంద్రానివే ..
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్.



తొలిఅడిగు, ధర్మపురి ప్రతినిది:- ఏప్రిల్ 05 : పెగడపెల్లి:రోజు రోజుకు బిజెపి బలపడుతుంటే జీర్ణించుకోలేక ఆరు గ్యారంటీల అమలులో విఫలం అయి అసహనానికి గురై కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు. పెగడపల్లిలో విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ గత అయిదు సంవత్సరాలనుండి పేద ప్రజలకు కేంద్ర ప్రభుత్వం అయిదు కిలోల బియ్యం ఉచితంగా పంపిణి చేస్తుందని ప్రతి రేషన్ షాప్ లో ప్రధానమంత్రి ఫోటో పెట్టాలని బిజెపి సూచిస్తే నిజం పేద ప్రజలకు తెలిస్తే ఎక్కడ ఓట్లు కోల్పోతామోనని కాంగ్రెస్ నాయకులు భయపడి తెలంగాణా నుండి కేంద్రానికి పన్నుల రూపంలో ఆదాయం సమకూరుతుందని అలాంటప్పుడు ముఖ్యమంత్రి ఫోటో పెట్టాలనడం విడ్డురంగా నిజం మాట్లాడితే కాంగ్రెస్ నాయకులకు ఎక్కడో కాలుతుందని ఎద్దేవాచేశారు. భారతదేశంలోని వివిధ రాష్ట్రాల నుండి పన్నుల రూపంలో ఆదాయం వస్తే దేశంలోని రక్షణ, రైల్వేస్, జాతీయ రహదారుల నిర్మాణం మొదలగునవి కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉండే రంగాలకు ఖర్చుపెట్టగా మిగిలిన అదాయాన్ని తిరిగి రాష్ట్రాలకే ఖర్చు చేస్తుందనే విషయం కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు తెలుసుకోవాలని అన్నారు. భారతదేశంలో ఫెడరల్ ప్రభుత్వం ఉందని దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఏ పార్టీలు అధికారంలో ఉంటే ఆప్రభుత్వం ద్వారానే అన్ని పథకాలు అమలు చేయబడుతాయి అంతేకాని రేషన్ కార్డులపై రేషన్ దుకానాల దగ్గర ప్రధాని ఫోటో పెట్టాలనగానే రాష్ట్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా కార్యక్రమాలు చేసుకోవాలనడం సిగ్గుచేటన్నారు. తెలంగాణా ప్రభుత్వానికి డెబ్బై శాతానికి పైగా ఆదాయం ఒక్క హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుండే వస్తుందని అలాంటప్పుడు వెనుకబడిన జిల్లాలు అయినా ఆదిలాబాద్, ఆసిఫాబాద్ కు నిధులు మంజూరు చేయకూడదా అని ప్రశ్నించారు. ప్రజలను తప్పుదారి పట్టించడానికే తెలంగాణా రాష్ట్రము చెల్లించే పన్నులతోనే కేంద్ర ప్రభుత్వం నడుస్తుందని అవాకులు చావాకులు మాట్లాడుతున్నారని రైతుల దగ్గర నుండి కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం చెల్లించినప్పుడు బియ్యం కేంద్ర ప్రభుత్వానికి చెందినవి కావా అని ప్రశ్నించారు. పేద ప్రజలకు ఇస్తున్న సన్న బియ్యం అరుకిలోలలో ఒక్క కిలో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తూ ఉప్పేసి పొత్తుకలిసినట్టుందని విమర్శించారు. ఈసమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు గంగుల కొమురెల్లి మండల నాయకులు తోడేటి గట్టయ్య, కాశెట్టి రాజు, జక్కుల హరీష్, కూన సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై వరి ఆరబెట్టి.. ప్రమాదాలకు కారణం కావొద్దు




తొలి అడుగు ప్రతినిధి, హుజురాబాద్, ఏప్రిల్ 05 : మండలంలో వరి కోతలు మొదలయ్యాయని, రైతులెవ్వరు రోడ్లపై వరి ధాన్యాన్ని పోయకుండా సహకరించాలని హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్ రైతులను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండలంలోని రైతులను ఉద్దేశించి తన కార్యాలయంలో మాట్లాడారు. రైతులు రోడ్లపై దాన్యం పోయడం వల్ల వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రాత్రిపూట వాహనాలు నడిపే వాహనదారులకు ధాన్యం కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. గతంలో రోడ్లపై ధాన్యం పోయడం వల్ల చాలా ప్రమాదాలు జరిగి ప్రాణా నష్టం కూడా జరిగిన సంఘటనలు మర్చిపోకూడదని అన్నారు. దయచేసి రైతులు ఎవరు రోడ్లపై ధాన్యాన్ని పొయ్యరాదన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ గా ఇంగిలే రామారావు



తొలిఅడుగు, ఇల్లందకుంట, ఏప్రిల్ 05 : అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయం చైర్మన్ గా ఇంగిలే రామారావు నియమిస్తున్నట్లు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది ఈ కమిటీ కాల పరిమితి ఒక సంవత్సరం గా నిర్ణయించింది హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియామక పత్రాన్ని శనివారం రోజు రామారావుకు అందజేయనున్నారు గడిచిన మూడేళ్లుగా ఎదురుచూస్తున్నటువంటి ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయ పాలకవర్గ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోనే రెండవ అతిపెద్ద శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో పేరొందిన ఇల్లందకుంటకు ఘనమైన చరిత్ర ఉంది.అపర భద్రాద్రిగా పేరొందిన రామాలయంలో బ్రహ్మోత్సవాలకు ముందు ఈ కమిటీ ప్రకటన వల్ల నూతన ఉత్సాహాన్ని నింపారు కమిటీలో సభ్యులు రెక్కల నారాయణరెడ్డి కుర్మిండ్ల చిరంజీవి ఎడ్ల కిషన్ రెడ్డి గోలి రవి కిరణ్ గోడిశాల పరమేశ్వర్ బొమ్మ లావణ్య సింగిరెడ్డి గోపాల్ రెడ్డి మర్రి రామ్ రెడ్డి కాసం నాగరాజు మూడెత్తుల మల్లేశం జూమూతుల మధుకర్ రెడ్డి వీరమల్ల తిరుపతిరెడ్డి కారింగుల రాజేందర్ తదితరులు ఉన్నారు.

# ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయ చరిత్ర

తొలి అడుగు ప్రతినిది ,ఇల్లంతకుంట: అఖిల్ ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి దేవాలయం తెలంగాణ రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, ఇల్లందకుంట గ్రామం%ఒ%మండలం


దేవాలయం చరిత్ర :

ఇల్లందకుంట సీతారామచంద్రస్వామి ఆలయ చరిత్ర రామాయణంతో ముడిపడి ఉన్నట్లు పూర్వికులు చెబుతుంటారు. త్రేతా యుగంలో సీతారాములు, లక్ష్మణుడు అరణ్యవాసం చేస్తూ ఇల్లందకుంట ప్రాంతానికి వచ్చి సేదతీరుతున్న సమయంలో ఆయన తండ్రి దశరథుడు మృతి చెందిన విషయం తెలిసింది. దీంతో రాముడు ఈ ప్రాంతంలోని ఇల్లంద వృక్షానికి సంబంధించిన ఇల్లంద పలుకలతో తన తండ్రికి శ్రాద్ధకర్మలు జరిపించారని ఇక్కడి పెద్దలు చెబుతుంటారు. రాముడు ఇల్లంద పలుకలతో శ్రాద్ధకర్మలు జరిపించడంతో ఈ ప్రాంతానికి ఇల్లందకుంట అని పేరు వచ్చింది. ఇల్లందకుంట ఆలయంలో రాముడిని పుట్టు దేవుడిగా అభివర్ణిస్తారు. ఏ ఆలయంలోనైనా దేవుడి ఉత్సవమూర్తులను ప్రతిష్ఠిస్తారు. ఈ ఆలయంలో రాములవారు వెలిశారని ప్రతీతి. ఉత్సవమూర్తులకు పుట్టు మచ్చలు ఉండడం ఇక్కడి ప్రత్యేకత. శ్రీరామ నవమి సందర్భంగా లక్షలాది మంది భక్తులు ఇక్కడికి తరలివచ్చి స్వామివారిని దర్శనం చేసుకుంటారు. రాముడే అరణ్యవాసంలో భాగంగా ఇక్కడ 13 రోజులు సేద తీరారు. ఆ సమయంలో పరిసర గ్రామాల్లో సంచరించాడని, అందుకే ఆ గ్రామాలకు లక్ష్మాజీపల్లె, శ్రీరాములపల్లె, సీతంపేట, లక్ష్మన్నపల్లె, రామన్నపల్లె, సిరిసేడు అని పేర్లు వచ్చాయని ఇక్కడి పెద్దలు చెబుతుంటారు.

బ్రహ్మోత్సవాలు :

ప్రతి సంవత్సరం శ్రీరామనవమి సందర్భంగా ఈ దేవాలయంలో 13 రోజులపాటు స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. శ్రీరామనవమి రోజున జరిగే స్వామి కల్యాణోత్సవానికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించబడుతాయి.

మొదటిరోజు స్వామివారి ఉత్సవమూర్తులను గ్రామ దేవాలయం నుంచి ప్రధాన దేవాలయానికి బాహ్యమందిర ప్రవేశంరెండోరోజు విశ్వక్సేనారాదన పుణ్యాహవచనం, రక్షబంధనం, అంకురార్పణమూడోరోజు ఉదయం 9 గంటలకు ధ్వజారోహనం, అగ్నిప్రతిష్ట, 10 గంటలకు ఎదుర్కోళ్లు, మధ్యాహ్నం 12 గంటలకు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవ కార్యక్రమం, రాత్రి 8 గంటల శేషవాహన సేవనాలుగోరోజు పట్టాభిషేక మహోత్సవం, సాయంత్రం 6గంటలకు ప్రభుత్వోత్సవం ప్రారంభం, 7 గంటలకు హంసవాహన సేవఐదోరోజు రాత్రి 8 గంటలకు గరుడవాహన సేవఆరోరోజు 8 గంటలకు హన్మత్ వాహన సేవఏడోరోజు రాత్రి 8 గంటలకు గజవాహన సేవఎనిమిదవరోజు రాత్రి 8 గంటలకు అశ్వవాహన సేవ (దీపోత్సవం)తొమ్మిదవరోజు రాత్రి 7 గంటలకు బండ్లు తిరుగుట, సూర్యరథోత్సవం (చిన్న రథం)పదవరోజు సాయంత్రం 6 గంటలకు స్వామివారి చంద్రరథోత్సవం ( పెద్ద రథం )పదకొండవరోజు మధ్యాహ్నం 3గంటల వరకు భక్తులకు చంద్రోరథోత్సవంపై స్వామివారి దర్శనం, తిరుమాడ వీధుల్లో రథ ఊరేగింపు, రాత్రి 7గంటలకు మహాపూర్ణాహుతి, మహాకుంభ సంప్రోక్షణపన్నెండవరోజు అష్టోత్తరశత (108) కలశ అభిషేకం, అవబృధ చక్రస్నానం, రాత్రి 7 గంటలకు ద్వాదశారోదన శ్రీపుష్పయాగం (నాఖబలి)పదమూడవరోజు రాత్రి 7 గంటలకు సప్తవర్ణాలు.. ఏకాంతసేవ, గరుడసేవ





లతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి కానీ సుమారు ఇల్లంతకుంట రాములోరి జాతర రెండు నెలలవరకు జరుగుతుంది

ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి బ్రహ్మోత్సవాలకు జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ కమిషనర్ మరియు హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కల్గకుండా త్రాగునీరు వైద్య మరియు రవాణా సౌకర్యాలు ను ప్రత్యేకనగా పర్యవేక్షిస్తున్నారు

జాతరకు రవాణా సౌకర్యము బస్సు మార్గం మరియు రైలు మార్గం అందుబాటులో వుంది

వరంగల్ , హనుమకొండ ,పరకాల , భూపాలపల్లి

గోదావరిఖని , మంచిర్యాల , హుజురాబాద్ , కరీంనగర్ ,నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి వార్ల జాతరకు మహారాష్ట్ర,చత్తిస్గర్డ్, ఆంధ్రప్రదేశ్ , తెలంగాణ నుంచి భక్తులు సుమారు 50 వేలనుంచి లక్ష మంది వరకు బ్రహ్మోత్సవాలకు భక్తులు వచ్చి స్వామివారి కల్యాణాన్ని తిలకిస్తారు అనంతరం స్వామివార్లను దర్శించుకొని ఆలయ పరిసర ప్రాంతాలలో వంటలు చేసుకుంటారు

శ్రీ సీతారాముల కళ్యాణం :

తెలుగు రాష్ట్రాలలో మొదటగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల కళ్యాణం తదుపరి అపార భద్రాద్రిగా పేరు కాస్తున్న ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి వార్లకు తలంబ్రాలను వేద పండితులు కల్యాణాన్ని జరిపించడం ఎక్కడ ఆనవాయితీగా వస్తున్నది అలాగే ప్రతి సంవత్సరం స్వామి వార్ల కళ్యాణం అనంతరం తలంబ్రాల సమయంలో ఆకాశం నుంచి చిరుజల్లులు పడటం ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ప్రత్యేకత ఇక్కడి భక్తులు స్వామి వార్ల కల్యాణసమయం లో ఆకాశంనుంచి దేవానదేవతలు అక్షంతలరూపంలో చిరుజల్లులు కురిపిస్తారని ప్రజలు విశ్వసిస్తారు ఆలయ పరిసరప్రాంతాలు భక్తులతో చిరువ్యాపారులు దుకాణాలతో యువతీయువకుల కేరింతలతో ఇల్లంతకుంట మారుమ్రోగిపోతుంది

ప్రత్యేక కథనం
అఖిల్ వంశీ – తొలిఅడుగు
హుజురాబాద్ నియోజకవర్గ రిపోర్టర్
9177480487

# త్రిపుర సుందరిదేవి పీఠము దేవాలయము లో పూజలు



తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 05 : హుజురాబాద్ మండలం మండలం లోని శలపల్లి ఇందిరానగర్ గ్రామా పంచాయతీ కొత్త కాలనీ లో వున్నా శ్రీ శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి పీఠము దేవాలయము లో వేశేషమైన పూజ కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు రేవూరి కళ్యాణ్ శర్మ ఆలయ పర్యవేక్షకులు రేవూరి వాణి ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే రెండోవది శ్రీ శ్రీ లలిత త్రిపుర సుందరిదేవి దేవాలయం హుజురాబాద్ నుంచి జమ్మికుంట వెళ్ళేమార్గంలో శలపల్లి ఇందిరానగర్ గ్రామంలో వుంది ఈ దేవాలయంలో శివుడు , గణపతి ,సుబ్రమణ్యస్వామి ,జోడినాగేంద్ర స్వామి అనుసంధాన దేవతామూర్తులు కలవు ఆలయంలో ప్రతి శుక్రవారము అమ్మవారికి కుంకుమార్చనలు మరియు ఆలయంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రతి హిందూ పండగలకు ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహిస్తున్నారు ఆలయానికి గ్రామప్రజలు మరియు జమ్మికుంట హుజురాబాద్ హన్మకొండ వరంగల్ కరీంనగర్ నుంచి ప్రతిశుక్రవారం భక్తులు పోటెత్తుతారు.

# "జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర"




తొలిఅడుగు, హుజురాబాద్, ఏప్రిల్ 05 : జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 5 వార్డు పిట్టల శ్వేతా రమేష్ ఆధ్వర్యంలో ఏఐసిసి పిలుపు మేరకు హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో " జై బాపు,జై భీం,జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర" కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో పిట్టల శ్వేతా రమేష్ మాట్లాడుతూ మనం ప్రజాస్వామ్యం లో స్వేచ్చగా , వాక్ స్వాతంత్రంను ప్రజాస్వామిక హక్కులో రాజ్యాంగం ఉంది కాబట్టే స్వేచ్ఛగా బతకగులుగుతున్నం

స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్మా గాంధీ గారిని , పేద ప్రజలకు అండగా ఉండే రాజ్యాంగం రాసిన అంబేద్కర్ గారిని మార్చేసి ప్రజాస్వామ్యం లేదు నియంతృత్వంగా గత 10 సంవత్సరాలుగా బీజేపీ పాలిస్తుంది..

స్వాతంత్ర్యం కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్

మనకు ఆనాడు స్వాతంత్ర్య ఉద్యమం లో పాల్గొనే అవకాశం లేదు

రాజ్యాంగాన్ని రచించిన నాడు దానిని ఇన్ని సంవత్సరాలు గా అనేక విధాలుగా అనుభవిస్తున్నాం.. రాజ్యాంగానికి ప్రమాదం ఏర్పడినప్పుడు దేశంలోని ప్రతి పౌరుడు రాజ్యాంగాన్ని కాపాడుకునే బాధ్యత రాజ్యాంగ పోరాటంలో భాగస్వామ్యం అయ్యే అవకాశం మళ్ళీ వచ్చింది ప్రతి వ్యక్తి రాజ్యాంగ పరిరక్షణకు ముందుకు రావాలి అని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమణకి జమ్మికుంట పట్టాన కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్ , పొనగంటి మల్లయ్య , పట్టాన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుదారి రేణుక శివకుమార్ గౌడ్, సజ్జు యూత్ కాంగ్రెస్ నాయకులూ కార్యకర్తలు పాల్గొన్నారు .

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# భక్తులు పండుగ వేళ ట్రాఫిక్ రూల్స్ పాటించండి

- అన్ని విధాల సాయ సహకారాలు అందించేందుకు సంసిద్ధంగా ఉన్నాం
- హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్




తొలిఅడుగు, ఇల్లంతకుంట, ఏప్రిల్ 05 : రాష్ట్రం లోనే రెండో భద్రాదిగా పేరుపొందిన ఇల్లందకుంట లోని శ్రీరామ మందిరానికి శ్రీరామ నవమి రోజు వచ్చే భక్తులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీసులకు సహకరించి పండుగ సంతోషంగా జరుపుకోవాలని హుజరాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి విజ్ఞప్తి చేశారు. ఆదివారం జరిగే శ్రీరామనవమి వేడుకలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. శ్రీరామ నవమి రోజు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారు కనుక ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ స్వామి వారి దర్శనానికి వెళ్లాలని సూచించారు. అలాగే శ్రీరామ నవమి సందర్భంగా గుడికి వచ్చే భక్తులు చాలా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. పిక్ పాకెటర్స్ ఉంటారని, ముఖ్యంగా మహిళలు ధరించే ఆభరణాల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా విభాగాలను కూడా ఏర్పాటు చేశామన్నారు. అలాగే ట్రాఫిక్ ఇబ్బంది కాకుండా అన్ని చర్యలు చేపట్టామని అన్నారు. పండుగ సందర్భంగా పోలీస్ వారు సూచించిన విధంగా ట్రాఫిక్ రూల్స్ పాటిస్తే ప్రశాంతంగా పండగ జరుపుకోవచ్చని అన్నారు.

## అశ్వారావుపేట లో అవగాహన కార్యక్రమం

తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 05 : అఖిలభారత జాతీయ కాంగ్రెస్ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వారి అదేశాలమేరకు “భారత రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా....- ఆశ్వాపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లి”శ్రీ ఓరుగంటి బిక్షమయ్య” నేతృత్వంలో పార్టీ ముఖ్యనేతల సమన్వయంతో ఏర్పాటు చేశారు. - “జై బాపు జై భీమ్ జై సంవిధాన్” కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి దిశానిర్దేశంచేసిన నియోజకవర్గ శాసనసభ్యులు. పాయం వెంకటేశ్వర్లు ప్రసంగించారు.

# బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ అండ్ హై స్కూల్ 20వ వార్షికోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే

తొలిఅడుగు, బూర్గంపాడు, ఏప్రిల్ 05 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో బ్రిలియంట్ హైస్కూల్ లో నిర్వహించు 20 వ వార్షికోత్సవ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుగారు , అనంతరం జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసారు వారు మాట్లాడుతూ బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ అండ్ హై స్కూల్ 20వ వార్షికోత్సవాలకు రావడం చాలా సంతోషకరమని 20 ఏళ్ల క్రితం ఈ విద్యాలయాన్ని నా చేతుల మీదుగా ప్రారంభించడం చాలా సంతోషకరమని విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశానికి కుటుంబానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్న ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు సాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# గాంధీనగర్ ప్రధాన కూడలిలో బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు...





తొలిఅడుగు, భద్రాచలం, ఏప్రిల్ 05 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక పంచాయతీ లో గల గాంధీనగర్ ప్రధాన కూడలిలో ఇస్రం శ్రీనివాస్ అధ్యక్షతన మరియూ కమిటీ కన్వీనర్ ఇరుగు ఈశ్వరరావు, ఆధ్వర్యంలో మహనీయుల జయంతి మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మాజీ ఉప ప్రధాని స్వతంత్ర సమరయోధులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ, జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు బహుజన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని వారి జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకను ఆనందదాయకంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు, బహుజన నాయకులు ప్రసంగిస్తూ బాబు జగ్జీవన్ రామ్ భారత స్వతంత్ర్య పోరాటంలో ముఖ్య భూమిక పోషించారు. స్వతంత్రం అనంతరం పేద వర్గాలకు విద్య ఉద్యోగ ఉపాధి రంగాలలో రిజర్వేషన్ల కల్పనలో పార్లమెంటులో బాబాసాహెబ్ అంబేద్కర్ కు మద్దతుగా నిలిచి రిజర్వేషన్ల కల్పనలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఉప ప్రధానిగా ఉన్న సందర్భంలో బంగ్లాదేశ్ ప్రత్యేక దేశం ఏర్పడుటలో కీలక భూమిక పోషించారని గుర్తు చేసుకున్నారు . మహనీయుల జయంతి మహోత్సవ కార్యక్రమాలు బాబు జగ్జీవన్ రామ్ 118 వ, జయంతితో మొదలుకొని ఏప్రిల్ 11 మరియు 14వ తేదీలలో రానున్న మహాత్మ జ్యోతిరావు పూలే, బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుల జయంతి ఉత్సవాలను ఈ ప్రాంతంలో ఘనంగా నిర్వహించి ఏప్రిల్ 14వ తేదీన సారపాక గాంధీనగర్ ప్రధాన కూడలిలో అంబేద్కర్ ఆరడుగుల విగ్రహాన్ని ప్రతిష్టిస్తామని ముఖ్య నాయకులు తీర్మానించారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకు కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తులు యువకులు అందరూ సహకరించగలరని ఈ సందర్భంగా కమిటీ సభ్యులు పత్రికా ముఖంగా విన్నవించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు మాజీ జెడ్పిటిసి భూ పెల్లి నరసింహారావు, దేపంగి రమణయ్య, కేశపాక రమణ, ఇస్రం శ్రీనివాసరావు కొట్టే అనిల్, ఇరుగు ఈశ్వరయ్య వలదాస్ సాలయ్య, తుమ్మల కిరణ్, బనాత రాజా, సుధాకర్ గార్లపాటి, ప్రజా గాయకుడు కోటమర్తి శ్రీనివాస్ మోదుగు రమేష్, బర్మావత్ రాంబాబు, డి సునీలు, భరత్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ నిధులు ఫుల్ పనులు నిల్...?



తొలిఅడుగు, భద్రాచలం, ఏప్రిల్ 05 : సారపాక పంచాయతీలోని సెంట్రల్ లైటింగ్ పనులు ఎప్పటికప్పుడు మరమ్మత్తులకు గురి అవుతూనే ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దక్షిణ అయోధ్య పిలవబడె భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి పుణ్యక్షేత్రానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న విషయం విధితమే.. అయినప్పటికీ నవమి వేడుకల నేపథ్యంలో సారపాకలో ఎటువంటి ఏర్పాట్లు చేయకపోవడం నేషనల్ హైవే పైన అపరి పరిశుభ్రతను తలపిస్తున్నది ఏమిటని స్థానికుల ప్రశ్నిస్తున్నారు.? భద్రాచలం కి అతి చేరువలో ఉన్న సారపాక లో నవమి వేడుకలకు ఎటువంటి హడావిడి కనిపించకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది.? చాలా పంచాయతీ కార్యదర్శి పార్టీలకు అతీతంగా పని చేయాల్సి ఉంటుంది... అయినా ఇప్పటివరకు శ్రీరామ నవమి ఏర్పాట్లకు జాప్యం ఎందుకు...నిజానికి నిధుల కొరత ఉందా అంటే... కానే కాదు.? మరి ఏర్పాట్లు ఎందుకు చేయలేదు అనే విషయం తెలియాల్సి ఉందనీ... స్థానిక ప్రజలు ముక్కుల వేద వేసుకొని ఆలోచించే పరిస్థితికి దిగజార్చిన సారపాక పంచాయతీ అధికారి...తీరు

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న నాయిని యాదగిరి

తొలిఅడుగు , ఏప్రిల్ 05 : తెలంగాణ ప్రభుత్వం భారతదేశంలో మొట్టమొదటిసారిగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం సాహసోపేత నిర్ణయం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి అన్నారు. శనివారం గజ్వేల్ లోని సన్న బియ్యం పంపిణీ పథకంలో భాగంగా పలువురికి సన్నబియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఉప్పల ప్రవీణ్ కుమార్, జాలిగామా మాజీ సర్పంచ్ ఆంజనేయులు గౌడ్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ సమీర్ ఇర్షద్, నాయిని తిరుపతి, నరసింహ దాస్, ఫారుక్ జానీ, బాలయ్య గారి రాజు గౌడ్, మహేశ్వర్, మిర్జా జమీర్బైగ్, షేర్ల భాస్కర్, రాజు, మింద నరేష్, బి శ్రావణ్ రావు, శ్రావణ్ కుమార్ రెడ్డి, మొచి ప్రభాకర్,



మైస నాగరాజు, మైస ఎల్లం, సంగుపల్లి చింటూ,తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమానత్వం, అంటరానితనం నిర్మూలన కోసం జీవితాన్ని దారపోసిన పోరాట యోధుడు బాబూ జగ్జీవన్ రామ్

తొలిఅడుగు, మణుగూరు, ఏప్రిల్ 05 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ప్రజా భవన్ నందు భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ 118వ జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబూ జగ్జీవన్ రామ్ గారి చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించిన పినపాక ఎమ్మెల్యే శ్రీ పాయం వెంకటేశ్వర్లు గారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన మహనీయులు బాబూ జగ్జీవన్ రామ్ గారని కొనియాడారు. అంటరానితనాన్ని, కుల వివక్షకు వ్యతిరేకంగా రాజీ లేని పోరాటం చేశారాని గుర్తు చేశారు. స్వతంత్ర సమరయోధుడుగా, సంఘ సంస్కర్తగా, రాజకీయ వేత్తగా దేశానికి చేసిన సేవలు మరువలేనివని తెలిపారు. సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని కృషి చేసిన గొప్ప వ్యక్తి అని, దేశ రాజకీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి ఉండే మహానుభావుడని కొనియాడారు.



# బాబు జగజినరావు జయంతి వేడుకలు.!

**– డా" బాబు జగజీవన్ రాయ్ గారి జయంతి సందర్భంగా అర్పించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్**



తొలి అడుగు, జూలూరుపాడు, ఏప్రిల్ 05 : వైరా నియోజకవర్గం జూలూరుపాడు మండల కేంద్రము అందు ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు భారత మాజీ ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు, అత్యంత పేదరికంలో జన్మించి అత్యున్నత స్థానానికి ఎదిగిన మహా నాయకుడు సంక్షేమ రాజ్యం కోసం విశేష కృషి చేసిన, కార్మికుల పక్షపాతి, సంఘసంస్కర్తగా తన పరిపాలన దక్షతతో భారతావనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాయి జయంతి సందర్భంగా ఆ గొప్ప యోధుడికి ఘన నివాళులర్పించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి, జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ , వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు గారు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దొండపాటి శ్రీనివాసరావు(వాసు) ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కొల్లిపాక వెంకటేశ్వరరావు, పోతురాజు నాగరాజు, మోదుగు రామకృష్ణ, రామ్మెట్టి నాగేశ్వరరావు, ముత్తినేని గోపి, పాతర్లపాటి సతీష్ గోసు రామకృష్ణ,పురస్తాపురపు శ్రీను,సుందర్ రావు, కృష్ణ, పోతురాజు నరసింహారావు,మిరియాల కిరణ్ కుమార్, మర్రి నరసింహారావు,ప్రవీణ్ , భూక్య భద్రం, వెంకటప్పయ్య , మాడుగుల నాగరాజు,పెద్దలు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో మాజీ జెడ్పిటిసి కార్యాలయంలో డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.

తొలిఅడుగు, జమ్మికుంట, ఏప్రిల్ 05 : ఈ సందర్భంగా జమ్మికుంట మాజీ జెడ్పిటిసి డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ డాక్టర్. బాబు జగ్జీవన్ రామ్ దళిత జాతిలో పుట్టిన గొప్ప నేతని వారు కొనియాడారు. స్వతంత్ర సమరయోధుడిగా మొట్టమొదటి భారత దేశ ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేశారని వారు కొనియాడారు. ఉప ప్రధానిగా ఉన్నప్పుడు భారతదేశంలో అనేక సంస్కరణలకు నాంది పలికిన గొప్ప దేశభక్తులుగా పేరుగాంచిన నేత అని వారి సందర్భంగా తెలియజేశారు. ఆనాటి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగా హరిత విప్లవానికి నాంది పలికిన గొప్ప సంస్కరణ యోధుడిగా పేరుగాంచిన మహానయుడని వారి సందర్భంగా కొనియాడారు. సమాజంలో అసమానతలు తొలగాలని నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని వారు సందర్భంగా పేర్కొన్నారు. నూతన తరానికి మార్గదర్శకంగా బాబు జగ్జీవన్ రావ్ ఆదర్శంగా తీసుకోవాలని వారి సందర్భంగా తెలియజేశారు. కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల కోసం కృషి చేసిన గొప్ప యోధుడని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోడేటి అనిల్, గొట్టి



హర్షవర్ధన్ ,అరవింద్, హరికృష్ణ ,మహేష్ ,ప్రకాష్ ఇతర నాయకులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ప్రభుత్వమే ఇళ్లు కట్టించాలి : సీపీఎం



తొలిఅడుగు, బూర్గంపాడు, ఏప్రిల్ 05 : సిపిఎం పార్టీ సోంపల్లి శాఖ ఆధ్వర్యంలో గ్రామం సర్వే నిర్వహించటం జరిగింది సోంపల్లి ఆ గ్రామాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రభుత్వం ప్రకటించింది బూర్గంపాడు మండలంలో సోంపల్లి గ్రామాన్ని సర్వే సందర్భంగా సిపిఎం పార్టీ బూర్గంపాడు మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సోంపల్లి గ్రామంలో మొత్తం కుటుంబాలు 426 ఉన్నాయని పైలెట్ ప్రాజెక్టు కింద 98 కుటుంబాలని ఎంపీగా చేయడం జరిగింది ఇంకా కొన్ని కుటుంబాలకు ఎంపిక చేయాల్సి ఉందని అదేవిధంగా ఇల్లు నిర్మాణం చేయలేని నిరుపేద కుటుంబాలు ఉన్నారని వారికి ప్రభుత్వమే కట్టించి ఇవ్వాల్సిన బాధ్యత అధికారుల పైన ఉందని అన్నారు అదేవిధంగా ఆత్మీయ భరోసా జాబ్ కార్డు ఉండి 20 రోజులు పని చేసిన వారికి 135 కుటుంబాలకు మొదటి విడత 6000 వేశారని ఇంకా 20 కుటుంబాలకి ఇవ్వాల్సి ఉందని అన్నారు. ఉపాధి పని ఇంత మట్టికి ఆ గ్రామంలో చూపించలేదని సర్వేలో తేలింది గ్యాస్ సబ్సిడీ అందరికీ రావట్లేదని రేషన్ కార్డు లేదని పేరుతో పైలట్ ప్రాజెక్టు కింద ఇల్లు మంజూరు కానీ వారు ఇంకా ఉన్నారని విద్యుత్తు కోసం గ్రామసభలో పెట్టుకోక పోవడం వల్ల ఇంకా కొన్ని కుటుంబాలు ఉన్నారని వెంటనే వారికి కూడా ఇవ్వాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 4000 పింఛను మా లక్ష్మి2500 రావట్లేదని గత రెండు వేల రూపాయల పింఛన్లు కూడా రెండు నెలలు అవుతుంది రా కానీ తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు ఆ గ్రామంలో అమలు అవుతుంది కాబట్టి ఎటువంటి చిన్న చితక సమస్యలు ఉన్న వెంటనే ప్రభుత్వం అధికారులు పరిష్కారం చేసి అందరికీ ఇల్లు ఇతర సదుపాయాలు అందించాలని కోరుతున్నాం ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి నిమ్మల అప్పారావు, నస్సూరి నాగేశ్వరావు, నడిపిడి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ పథకం



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి ఏప్రిల్ 05 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున గొల్లపెల్లి మండల కేంద్రంలోనీ రేషన్ దుకాణాల్లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విప్ గారు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. అనంతరం డా. బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం వితరణ

తొలిఅడుగు, జమ్మికుంట ఏప్రిల్ 05 :జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన జీడి లక్ష్మి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న 15వ వార్డు కాంగ్రెస్ నాయకులు పాతకాల అనిల్. ఈ సందర్భంగా అనిల్ మాట్లాడుతూ జీడి లక్ష్మి మృతి ఆ కుటుంబానికి తీరని లోటు అని ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. ఆపదలో ఉన్న వారికి సహాయం చేయడం సంతోషంగా ఉందని వార్డు ప్రజల సంక్షేమమే తన లక్ష్యమని రాబోయే రోజుల్లో వార్డు ప్రజలకు అండగా ఉండి వారి సమస్యలపై స్పందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మైస రమేష్ పాతకాల అనిల్ బాణాల సుధాకర్ కిషన్ కమలాకర్ రఘు తదితరులు పాల్గొన్నారు.



## ఢిల్లీకి రాజు ఐన తల్లికి కొడుకే అనే మాటను నిజం చేసిన కాంగ్రెస్ పార్టీ యూవ నాయకుడు గుల్లి ప్రతాప్ "

తొలిఅడుగు, జమ్మికుంట, ఏప్రిల్ 05 : జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గల 22 వ వార్డు కు చెందిన గుల్లి ప్రతాప్ జన్మదిన సందర్బంగా తనకు ఊహ తెలిసినప్పటి నుండి తనకు తెలిసిన నాయకుడు తన రాజకీయ గురువు అయినటువంటి జమ్మికుంట మాజీ సర్పంచ్ , మాజీ వ్యవసాయ మార్కెట్ చెర్మెన్ , తాజామాజీ కాన్సిలర్ పొనగంటి మల్లన్న గారిని కలసి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది ఈ సందర్బంగా పొనగంటి మల్లయ్య గారు మాట్లాడుతూ ఈ రోజులల్లో యూవత తప్పుదారిలో చాలావరకు వెళ్లడం మద్యపానం లాంటి అలవాట్లకు గురవుతున్నారు అని ప్రతాప్ లాంటి యూవ నాయకులూ ఈ తరంలో అన్ని రంగాలలో ముందువుండాలని యూవతకు ఒక స్ఫూర్తిదృకంగా నిలవాలని కోరుతూ హర్షం వ్యక్తం చేసారు ఈ కార్యక్రంలో జమ్మికుంట పట్టాన యూత్ నాయకులూ పాల్గొన్నారు .



## పెగడపెల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ..



తొలిఅడుగు, ధర్మపురి ప్రతినిధి :- ఏప్రిల్ 05 : చైర్మన్:బుర్ర రాములు గౌడ్

వైస్ చైర్మన్ :సురకంటి సత్తిరెడ్డి

డైరెక్టర్లు:

ఆడుప తిరుపతి (శాలపల్లె)

అజ్మీర అంజన్న నాయక్ (ఏడుమోటలపల్లి తండా)

లింగంపెల్లి మహేష్ (కీచులాటపల్లి)

సంకిటి శ్రీకాంత్ రెడ్డి (నామపూర్)

చాట్ల విజయభాస్కర్ (పెగడపల్లి)

తవుటు లావణ్య (నందగిరి)

దేశెట్టి లక్ష్మిరాజాం (దోమలకుంట)

శ్రీరాం అంజయ్య (సుద్ధపెల్లి)

బాలుసాని శ్రీనివాస్ (బతికేపెల్లి)

మన్నె గంగరాజాం (బతికేపెల్లి)

మ్యాకల మల్లయ్య (ఐతిపెల్లి ట్రేడర్ )

చెట్ల కిషన్ (వెంగాళాయిపేట ట్రేడర్ )


## మాజీ ఎంపీ హర్ష కుమార్ పై కేసు నమోదు..



తొలి అడుగు దినపత్రిక : తూర్పుగోదావరి జిల్లా, ఏప్రిల్ 05 : రాజమహేంద్రవరం. పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పట్ల తీవ్ర ఆరోపణలు చేసినందుకుగాను ఆయనపై %దీచీూ% సెక్షన్లు 196, 197 కింద %ఖీ×=% నమోదు చేశారు. ప్రవీణన్ను చంపి పడేశారని, పోలీసులు కేసును పక్కదోవ పట్టిస్తున్నారని ఇటీవల ఆయన ఆరోపించారు. దీంతో విచారణకు వచ్చి ఆధారాలు సమర్పించాలని పోలీసులు నోటీసులిచ్చారు. విచారణకు హాజరు కాకపోగా, మళ్లీ అదేస్థాయిలో కామెంట్స్ చేయడంతో తాజాగా కేసు నమోదు చేశారు.

# బాబు జగజ్జీవన్ రామ్ 117వ జయంతి వేడుకల్లో పాల్గొన్న మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

తొలి అడుగు దినపత్రిక, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఏప్రిల్ 05 : రావులపాలెం గ్రామంలో ప్రియదర్శిని కాలనీలో బాబు జగజ్జీవన్ రామ్ గారి 117 వ జయంతి వేడుకల్లో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గారు పాల్గొన్నారు. అక్కడికి విచ్చేసిన ఆయనకు కమిటీ సభ్యులు మరియు యువత అందరూ కలిసి ఘన స్వాగతం పలికారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల విగ్రహాలకు ఆయన పూలమాలలు వేశారు. అలాగే కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన నిత్యవసరాల సరుకులు ప్రియదర్శిని కాలనీలో నివాసం ఉంటున్న 50 మంది వితంతువులకు,వృద్ధులకు చిర్ల జగ్గిరెడ్డి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అంతరం అదే కాలనీలో నివసిస్తున్న గంటి శ్రీను గారు ఇటీవల మరణించడం వలన ఆయన కుమార్తెను పరామర్శించి ఆర్థిక సాయం చేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.

## ఊబలంక గ్రామంలో బాబు జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ చేసిన మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి

తొలి అడుగు దినపత్రిక : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఏప్రిల్ 05 : రావులపాలెం మండలం ఊబలంక గ్రామంలో ఏర్పాటుచేసిన భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ మరియు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలను మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి గారు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అందరికీ 117వ బాబు జగజ్జీవన్ రామ్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సమాజానికి రెండు కళ్ళుగా బాబు జగజ్జీవన్ రామ్ గారు మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఉన్నారన్నారు. అంటరానితనం తరిమి కొట్టడంలో నడుం బిగించి జగజ్జీవన్ రామ్, అంబేద్కర్ గార్లు ముఖ్యపాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు, యువ నాయకులు, చిర్ల అభిమానులు పాల్గొన్నారు.



## బాబూ జగజ్జీవన్ రాం జయంతి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సత్యానందరావు

తొలి అడుగు దినపత్రిక , డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్యమ్మ జిల్లా. ఏప్రిల్ 05 : కొత్తపేట బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన,భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రాం జయంతి సందర్భంగా కొత్తపేటలోని జగజ్జీవన్ రాం విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జగజ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ఈ కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి జయలక్ష్మి భాస్కరరావు, విల్లా మారుతీ, రాజకుమార్ వాడయర్,ధరణాల రామకృష్ణ,బీర ఇస్సాక్,దేవపాటి వెంకటేశ్వరరావు,నల్ల రమణ,పల్లికొండ సుధీర్,ముద్రగడ సుబ్బారావు, బండి రాజు, కముజు శ్రీను మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117వ జన్మదిన వేడుకలు.



తొలి అడుగు దినపత్రిక బీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఏప్రిల్ 05 : ఏడిద కొత్తపేటలో దళిత నేత గ్రామ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు పలివెల సుధాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పిటిసి కురుపూడి భవాని రాంబాబు వార్డు సభ్యులు వాసిరెడ్డి అర్జున్ పాల్గొన్నారు భారత ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ జయంతి వేడుక ఘనంగా జరిగింది జరిగన ఈ కార్యక్రమానికి ముందుగా బాబు జగజ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు అనంతరం స్వీట్లు పంచిపెట్టారు వారు మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధుడు భారత దళిత తొలి ఉప ప్రధాని సమ సమాజ స్థాపనకై కృషిచేసిన కృషివలుడు బాబు జగజీవన్ రామ్ అని అన్నారు అలాగే నేటి యువత చదువుకుని విద్యావేత్తలుగా ఆర్థిక రంగంలో వెనకబాటు లేకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలని అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాత అయితే ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడంలో బాబు జగజ్జీవన్ రావ్ కృషి ఎంతో ఉందని ప్రతి ఒక్కరు ఆయన ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అన్నారు అలాగే కేంద్ర మంత్రి శాఖ లో సుమారుగా 40 ఏళ్లు ప్రజలకు సేవ చేసిన గొప్ప నాయకుడని వారికి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పరమట తరుణ్ మరియు ఏడిద కొత్తపేట బాబు జగజీవన్ రామ్ పెద్దలు యూత్ జుత్తుక చిన్న ఖండవిల్లి మోషే పలివెల వెంకట్రావు లంక ఆనందరావు చంద్రమళ్ళ సత్తియ్య పలివెల విజయకుమార్ పల్లేటి నాగేశ్వరరావు పలివెల పద్దయ్య ఉండ్రాజవరపు నూకరాజు పైడిమల్ల రాజు వీధి చంటిబాబు జుత్తుక గణేష్ పల్లేటి వినోద్ కుమార్ ఖండవిల్లి రాజీవ్ గాంధీ ఈ కార్యక్రమంలో బాబు జగజీవన్ రామ్ పెద్దలు యూత్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైసిపి నేతృత్వంలో ఘనంగా జరిగిన బాబు జగజ్జీవన్ రావు జయంతి వేడుకలు..!

తొలి అడుగు దినపత్రిక బీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా. ఏప్రిల్ 05 : మండపేట బాబు జగ్గజీవన్ రామ్ జయంతి.... మండపేట ఫ్లాష్ న్యూస్:వైసిపి నేతృత్వం లో మండపేటలోని కరాచీ సెంటర్ వద్ద గల విగ్రహాల వద్ద భారత మాజీ ఉప ప్రధాని, స్వాతంత్ర్య సమర యోధుడు, సామాజిక సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 8 వ వార్డు కౌన్సిలర్ , విగ్రహాల కమిటీ కన్వీనర్ మందపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ ప్రతివాడ దుర్గారాణి, వైసిపి సీనియర్ నాయకులు, జిల్లా రైస్ మిల్లర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు వేగుళ్ళ పట్టాభి రామయ్య చౌదరి, పుర పాలక సంఘం కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ లు హాజరయ్యారు. బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. చైర్ పర్సన్ దుర్గారాణి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల ఆశాజ్యోతి గా పేర్కొన్నారు. ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. వేగుళ్ళ పట్టాభి రామయ్య మాట్లాడుతూ ఆయన రాజకీయ జీవితంలో సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం ఈ రోజు కూడా మార్గదర్శకమని పేర్కొన్నారు. రెడ్డి రాజబాబు మాట్లాడుతూ ఆయన సేవలు దేశ చరిత్రలో ఎప్పటికీ చిరస్థాయిగా ఉంటాయని వ్యాఖ్యానించారు. మందపల్లి రవికుమార్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను



నెరవేర్చే దిశగా సమాజం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టౌన్ వైసిపి ప్రెసిడెంట్ ముమ్మిడివరపు బాపిరాజు, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్, మాజీ సొసైటీ అధ్యక్షులు పెంకే గంగాధర్, షేక్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ షేక్ అలీ ఖాన్ బాబా, జొన్నపల్లి సత్తిబాబు, ఎర్రగుంట అయ్యప్ప, మొండి మురళి, దుగ్గిరాల రాంబాబు, పంపాన శ్రీనివాస్, మందపల్లి సంజీవరావు ,మందపల్లి సుధాకర్ రావు, కొల్లి సత్యనారాయణ, మడికి ఆనందరావు, దార్ల అబ్రహం, కొడమంచిలి భాస్కరరావు ,సింధూరపు సత్యనారాయణ ,అయినవిల్లి రవణ, పెందుర్తి సూరిబాబు, సీలి సత్యనారాయణ పాల్గొన్నారు.

## కపిలేశ్వరపురం గ్రామంలో ఘనంగా బాబు జగజ్జీవన్ రావ్ జయంతి వేడుకలు.



తొలిఅడుగు, ఏప్రిల్ 05 : డాక్టర్ బాబు జగజీవన్ రామ్ 117 జయంతి సందర్భంగా మండల గ్రామాల్లోని బాబు జగజీవన్ రామ్ విగ్రహానికి పూలమాలేసి ఘనంగా నివాళు ౹అర్పించారు. అనంతరం సమావేశంలో జగజీవన్ రావు 4 దశబ్దాలు దళితులకు చేసిన సేవ గుర్తింపుగా భారతరత్నం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మండల ఐక్యవేదిక నాయకులు పిప్పర సంపత్ రావు, మల్లిపూడి శివకుమార్, తాతపూడి రాజేష్ సిర్రా కొండబాబు, కె.వి రమణ, పలివెల లాజర్, లంక జాన్, పెందుర్తి తేజ, కొమ్ము బాబురావు, వెమగిరి శ్రీను, కటకం రమేష్, కొమ్ము సతీష్,తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి హటావో దేశ్ బచావో

**– కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మీసం మహేందర్ యాదవ్**




తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 05 : జై భీమ్ జై బాపు జై సంవిధాన్ అనే నినాదంతో మొదలైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చిన్నకోడ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మీసం మహేందర్ ఆధ్వర్యంలో మూడవరోజు చిన్నకోడూరు మండల పరిధిలోని ఓబులాపూర్ గోనెపల్లి గ్రామాల్లో జరిగింది ఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్లు సిద్దిపేట్ 37 వార్డు కౌన్సిలర్ సాకీ ఆనంద్ డిసీసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ షాబుద్దీన్, ముఖ్యఅతిథిగా పాల్గొన్న పిసిసి కార్యదర్శి గంప మహేందర్ రావు సీనియర్ నాయకులు న్యాయవాది జనార్దన్ రెడ్డి గార్ల తో కలిసి మాట్లాడుతూ భారత రాజ్యాంగంపై బిజెపి నాయకులు చేస్తున్న కుట్రను గ్రామస్థాయిలోనే ప్రతి యువకుడు, ప్రతి పౌరుడు బిజెపి పార్టీని బొంద పెట్టాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సంద బోయిన పరుశు రాం, ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, వికలాంగుల విభాగం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సింగరాల రాజు, కిసాన్ సెల్ జిల్లా కార్యదర్శి పాకాల భూపతిరెడ్డి, ఫిషర్మెన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకట్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మహమ్మద్ యూసఫ్,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఉడత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి రాజు,బత్తుల మల్లేశం, నాయకులు జంగిటి బాలరాజ్, బాబుమియా, చెవుల రాజు, గొర్రె వెల్లి మహేష్, లంకల భాస్కర్ , శ్రీనివాస్, మల్లేశం, మాసం శేషు, మృత వేణు, నక్క రాజు, కాల్వ జగన్, ఏగుర్ల రాములు, మండల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## అభివృద్ధి నోచుకుని బతుకమ్మ కుంట పట్టించుకోని అధికారులు

**– అభివృద్ధి చేయకుంటే నిరాహార దీక్ష చేస్తాం**

తొలిఅడుగు, జనగామ, ఏప్రిల్ 05 : అభివృద్ధి నోచుకుని బతుకమ్మ కుంట మురికి నీరుతో, దుర్వాసనతో పాములతో కోతులతో ఆకతాయిలా అసాంఘిక కార్యకలాపాలతో బతుకమ్మ కుంట వాకర్స్ మరియు పర్యాటకులు ఇబ్బందులు పాడుతున్నారు పట్టించుకోని అధికారులు అభివృద్ధి చేయకుంటే నిరాహార దీక్ష చేస్తాం పిట్టల సురేష్ వాకర్స్ అసోసియేషన్ ముఖ్యంగా జనగామ పట్టణంలో ఉన్నటువంటి బతుకమ్మ కుంట ప్రతిరోజు ఎంతోమంది వ్యాయామం చేయడానికి మరియు క్రీడల్లో పాల్గొనడానికి యోగా చేయడానికి మరియు పర్యాటకులు విశ్రాంతి తీసుకోవడానికి ఎంతో మంది వస్తుంటారు మీరు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ముఖ్యంగా విపరీతమైన కోతుల ద్వారా పాముల ద్వారా అసాంఘిక కార్యకలాపాల వలన కుంటలో నీరు ఎండిపోవడం వలన దుర్వాసన ఎక్కువగా రావటం వలనజి సాయంకాలం వేల విద్యు లైట్లు సరిగా వెలగకపోవడం వలన ఇలా అనేక రకాలుగా ఇబ్బందులకు గురి అవుతున్నారు ఇది కేవలం అధికారుల నిర్లక్ష్యం వలెనని మరి ముఖ్యంగా కొంతమంది నాయకులు వారి పేర్లు పెట్టుకోవడం లో ఉన్న శ్రద్ధ అభివృద్ధి కొరకు మాత్రం మాట్లాడారు అని అన్నారు అంతేకాకుండా రోజుకు సుమారుగా500 కు పైగా సభ్యత్వాలు ఉన్న వాకర్స్ మరియు చిన్న పిల్లలు మరియు గర్భిణి స్త్రీలు వృద్ధులు పర్యాటకులు మేధావులు విశ్రాంతికులు ఇలా రోజుకు 2000 పైగా బతుకమ్మ కుంటకు వస్తున్నారు వీరందరి బాధ్యత పూర్తిగా ప్రభుత్వం మరియు అధికారుల పైన ఉందని గుర్తు చేస్తున్నామన్నారు అధికారులు వెంటనే స్పందించకపోతే రానున్న



రోజుల్లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేస్తామని స్పష్టం చేస్తున్నాం ఈ కార్యక్రమంలో తుంగ కౌశిక్ వెంపటి అజయ్ దినేష్ ఈశ్వర్ సాయి అర్జున్ వినయ్ అభినవ్ శ్రీకాంత్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి



తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 05 : సిద్ధిపేట జిల్లా చిన్నకోడూర్ మండల పరిధి రామునిపట్ల గ్రామంలోని అంబేద్కర్ యువజన సంఘం గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలోని బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని ఘనంగా పూలమాలలు వేసిస్వీట్లు పంపిణీ జయంతి ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్రే మాణిక్యం, ప్రజా సంఘాల నాయకుడు ఆకుల. శివకుమార్ మాట్లాడుతూ మహనీయుల ఆశయాల అడుగుజాడలోనే అందరూ ప్రయాణం చేయాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు నల్వాల వెంకటేష్, అంబేద్కర్ యువజన సంఘం ప్రజాసంఘాల నాయకులు దళిత బహుజన ఫ్రంట్ జిల్లా ఉపాధ్యక్షులు పోతరాజు శంకర్, ఎం ఎస్ పి జిల్లా ఉపాధ్యక్షులు జేరుపోతుల లక్ష్మణ్ మాదిగ, పరశురాములు,తిరుపతి, స్వామి,మల్లయ్య, కర్ర ,పోచయ్య, మోషయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుడిగా... గొప్ప సంఘసంస్కర్తగా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్

**– పదవులకే వన్నెతెచ్చిన బాబు జగ్జీవన్ రామ్**
**– డిసిసి అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి**



తొలిఅడుగు, గజ్వేల్, ఏప్రిల్ 05 : స్వాతంత్ర్య సమరయోధుడిగా, గొప్ప సంఘసంస్కర్తగా, మంచి పరిపాలనా దక్షుడిగా సేవలందించిన బాబు జగ్జీవన్ రామ్ జీవితం స్ఫూర్తిదాయకమని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు తూ%శీ%కుంట నర్సారెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యున్నత పదవులు అలంకరించి పదవులకే వన్నెతెచ్చిన బాబు జగ్జీవన్ రామ్ కుల వివక్షత, అంటరానితనం, హరిత విప్లవం, ఆర్థిక వెనుకబాటుతనం తదితర అంశాలపై అలుపెరగని పోరాటం చేసినట్లు స్పష్టం చేశారు. కాగా నాలుగు దశాబ్దాల పాటు కేంద్ర మంత్రివర్గంలో పనిచేసిన ఆయన ఉప ప్రధానిగా కూడా దేశ సంక్షేమం, పేద వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసినట్లు గుర్తు చేశారు. ముఖ్యంగా కలకత్తాలోని బెనారస్ హిందూ యూనివర్సిటీలో విద్యనభ్యసించిన ఆయన ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మంత్రివర్గంలో అతి చిన్న వయస్సు గల మంత్రిగా పనిచేసి కార్మిక శాఖకు వన్నె తెచ్చినట్లు తెలిపారు. దివంగత ప్రధానులు ఇందిరా గాంధీ, మురార్జీ దేశాయ్ మంత్రివర్గంలో చక్కటి సేవలందించగా, ఒక సమయంలో కేంద్ర మంత్రి పదవి కూడా తృణప్రాయంగా వదులుకున్నట్లు చెప్పారు. బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన ఆయన పేదల అభ్యున్నతి, ఆర్థిక సమానత్వం, సామాజిక న్యాయం కోసం పోరాటం చేసిన బాబు జగ్జీవన్ స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొనగారి రాజు, ప్రధాన కార్యదర్శి రాములు గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, దళిత సంఘాలు, కాంగ్రెస్ పార్టీ నేతలు మైసరాములు మాదిగ, సత్యనారాయణ, కిష్టయ్య, రాములు, సురేష్, శివులు, కరుణాకర్ రెడ్డి, నర్సింహారెడ్డి, డాక్టర్ వహీద్, గుంటుకు శ్రీను, అస్గర్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, జింక మల్లేశం, అంజద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశాఖ మంత్రి దామన్న ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ చెక్ ల పంపిణి



తొలి అడుగు, చిన్నకోడూరు, ఏప్రిల్ 05 : మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాలు మేరకు చిన్నకొడుర్ మండల్ కిష్టాపూర్ గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీలత కు నాయిని నర్సింహా రెడ్డి ,మీసం నాగరాజ్ యాదవ్ లు కలిసి %ఎెఎతీట% చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని పేదల కాంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. పేదల ఆరోగ్యం విషయంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులూ కల్లూరి నర్సయ్య ,కోరిమి రాజు ,లింగంపల్లి నాగరాజ్ ,మందపల్లి సంపత్ ,చాంద్ పాషా ,కురటి రాజయ్య ,ప్రశాంత్ రెడ్డి ,కనకయ్య లు పాల్గొన్నారు.